సహకార సంఘాలు దేశానికే ఆదర్శం

- జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్‌కుమార్
- అయోధ్యలో 300 మెట్రిక్ టన్నుల గోదాం ప్రారంభం

గోదాంను ప్రారంభిస్తున్న జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్‌కుమార్

రాయికల్, జనవరి 27 : సహకార సంఘాలు దేశానికే ఆదర్శమని జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ పేర్కొన్నారు. ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో అయోధ్యలో నిర్మించిన 300 మెట్రిక్ టన్నుల గోదామును శనివారం ఆయన ప్రారంభించి మాట్లాడారు. రాష్ట్ర ఏర్పాటుకు ముందు తెలంగాణలో 6 లక్షల మెట్రిక్ టన్నుల గోదాంలు ఉంటే కేసీఆర్ ప్రభుత్వ హయాంలో 25 లక్షల మెట్రిక్ టన్నుల గోదాంలు ఏర్పాటయ్యాయన్నారు. దేశంలోనే కరీంనగర్ ఉమ్మడి జిల్లా కేడీసీసీ బ్యాంక్ ఆదర్శంగా నిలిచిందని తెలిపారు. రైతుల కోసం రూ.4 కోట్లతో బీట్ బజార్, రూ. 8 కోట్లతో చల్‌గల్ పండ్ల మార్కెట్‌ను నిర్మించామన్నారు. గోదాంల సామర్థ్యంలో ఉమ్మడి కరీంనగర్ జిల్లా రాష్ట్రంలోనే ప్రథమ స్థానంలో ఉందని చెప్పారు. కార్యక్రమంలో జడ్పీటీసీ అశ్విని జాదవ్, ప్యాక్స్ చైర్మన్లు రాజలింగం, మల్లారెడ్డి, రాజిరెడ్డి, వైస్ ఎంపీపీ మహేశ్వరరావు, సర్పంచ్ జీవన్‌రెడ్డి, ఎంపీటీసీ భారతారవీందర్, ఉప సర్పంచ్ రవీందర్, ప్యాక్స్ వైస్ చైర్మన్ దేవయ్య, పార్టీ మండల ప్రధాన కార్యదర్శి రాజేశ్, ఎంపీటీసీల ఫోరం జిల్లా అధ్యక్షుడు నాగరాజు, ఏఎంసీ వైస్ చైర్మన్ మల్లేశం, డైరెక్టర్ వెంకటేశ్ గౌడ్, గ్రామాధ్యక్షుడు నర్సయ్య, ఉపాధ్యక్షుడు సురేశ్‌గౌడ్, వార్డు సభ్యులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు పరామర్శ

రాయికల్‌కు చెందిన ప్రసాద్ ఇటీవల అనారోగ్యంతో మరణించగా వారి కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే పరామర్శించారు. కిష్టంపేటకు చెందిన చిన్నమల్లయ్య, బీఆర్‌ఎస్ కార్యకర్త రాజగౌడ్ అనారోగ్యంతో బాధపడుతుండగా వారిని పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఇక్కడ మున్సిపల్ చైర్మన్ హన్మాండ్లు, విండో చైర్మన్ మల్లారెడ్డి, సర్పంచ్ స్వరూపాగోపి, ఎంపీటీసీ సారికాగంగాధర్, ఏఎంసీ మాజీ డైరెక్టర్ తిరుపతిగౌడ్, గ్రామాధ్యక్షుడు శ్రీనివాస్ ఉన్నారు.

గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి పెద్ద పీట

- నాఫ్స్‌కాబ్ చైర్మన్ కొండూరి రవీందర్‌రావు
- చొప్పదండి ఎమ్మెల్యే సత్యంతో కలిసి అభివృద్ధి పనులు ప్రారంభం

నాచుపల్లిలో అదనపు గదులను ప్రారంభిస్తున్న రవీందర్‌రావు, మేడిపల్లి సత్యం

కొడిమ్యాల, జనవరి 27 : బీఆర్‌ఎస్ ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి పెద్దపీట వేసిందని కేంద్ర సహకార బ్యాంకుల సమాఖ్య అధ్యక్షుడు కొండూరి రవీందర్‌రావు పేర్కొన్నారు. మండలంలోని తిప్పాయిపల్లిలో పూడూర్ సహకార సంఘం ఆధ్వర్యంలో రూ.20 లక్షలతో నిర్మించనున్న ప్యాక్స్ గోదాం , మండల కేంద్రంలోని అంగడి బజార్‌లో రూ.29 లక్షలతో నిర్మించిన ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం, రూ.7 లక్షలతో నిర్మించిన కేడీసీసీబీ బ్యాంక్ స్ట్రాంగ్ రూం, రికార్డు గది, నాచుపల్లిలో రూ.26 లక్షలతో నిర్మించిన కొడిమ్యాల సహకారం సంఘం అదనపు గదులను చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యంతో కలిసి ప్రారంభించారు. తిర్మలాపూర్‌లో రూ.22 లక్షలతో నిర్మించిన గ్రామ పంచాయతీ భవనం, రూ.2 లక్షలతో నిర్మించిన అంగన్‌వాడీ కేంద్రం మిగులు పనులు, నాచుపల్లిలో పల్లె దవాఖాన, రూ.18 లక్షలతో నిర్మించిన యూత్ భవనాన్ని చొప్పదండి ఎమ్మెల్యే ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపీపీ స్వర్ణలత, జడ్పీటీసీ ప్రశాంతి, విండో చైర్మన్లు రాజనర్సింగారావు, రవీందర్‌రెడ్డి, రాజేందర్, సర్పంచులు లత-మల్లేశం, మమత-నర్సింహారెడ్డి, పద్మ-మల్లేశం, లత-తిరుమలేశ్, ఎంపీటీసీలు సింధూమహేందర్‌గౌడ్, రాజేశ్వరీరాజేందర్, లక్ష్మణ్, మహేశ్, వైస్ చైర్మన్ రమేశ్, సీఈవోలు రాజేందర్‌రెడ్డి, గంగాధర్, డైరెక్టర్ సాగర్‌రావు, శంకర్‌నాయక్, గంగయ్య, శ్రీనివాస్, అభిషేక్‌రెడ్డి, నర్సింహారెడ్డి, మల్లేశం, శివప్రసాద్‌రెడ్డి, మల్లయ్య పాల్గొన్నారు.

ఎరువుల దుకాణాల్లో తనిఖీలు

- కృత్రిమ కొరతకు అడ్డుకట్ట వేసేందుకు చర్యలు

షాపుల్లో యూరియా నిల్వల లెక్కలు చూస్తున్న డీఏవో సురేశ్‌కుమార్

జగిత్యాల టౌన్, జనవరి 27: డీలర్లు కృత్రిమ ఎరువుల కొరత సృష్టించకుండా సర్కారు స్పెషల్ ఫోకస్ పెట్టింది. శనివారం జిల్లా కేంద్రంలోని ఎరువుల దుకాణాల్లో డీఏవో పీ సురేశ్‌కుమార్ నేతృత్వంలో అధికారులు తనిఖీ చేశారు. ఎరువుల నిల్వలను పరిశీలించారు. వ్యవసాయశాఖ రూపొందించిన ఫైవ్(ఫర్టిలైజర్స్ ఇన్వెంటరీ వెరిఫికేషన్ సిస్టమ్) యాప్‌లో నిల్వల వివరాలు నిక్షిప్తం చేశారు. జిల్లా వ్యాప్తంగా పీవోఎస్ యంత్రాల్లో పొందుపరిచిన ఎరువుల నిల్వలకు, దుకాణాల్లో వాస్తవ నిల్వలకు మధ్య ఎక్కువ వ్యత్యాసం ఉండకుండా చూసేందుకే ఫైవ్ యాప్‌ను అందుబాటులోకి తెచ్చామని డీఏవో తెలిపారు. దీనిద్వారా రైతులకు అవసరం మేరకు ఎరువులు అందించే అవకాశం ఉంటుందన్నారు. జిల్లా వ్యాప్తంగా 355 ఎరువుల దుకాణాలుం డగా ఇప్పటి వరకు 212 దుకాణాల్లో నిల్వలను తనిఖీ చేసి వివరాలను యాప్‌లో నిక్షిప్తం చేశామని చెప్పారు. ఈ నెల 31లోగా వివరాల నమోదు పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశామన్నారు. ప్రతి సోమ, గురువారాల్లో మండల వ్యవసాయాధికారి అయిదు దుకాణాల చొప్పున తనిఖీ చేయాల్సి ఉంటుందన్నారు. జిల్లాలో యూరియా మొత్తం 51 పీఏసీఎస్‌ల వద్ద 1915 మెట్రిక్ టన్నులు, ఏఆర్‌ఎస్‌కే-36 వద్ద 264, మార్క్‌ఫెడ్ వద్ద 5,850, 355 ప్రైవేటు వ్యాపారుల వద్ద 2,175 మెట్రిక్ టన్నులతో కలిపి మొత్తం 10,204 మెట్రిక్ టన్నుల నిల్వ ఉన్నట్లు డీఈవో పేర్కొన్నారు.

ఎన్నికల హామీలను నెరవేరుస్తాం

- ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్‌కుమార్
- కొత్తపేట జీపీ భవనం ప్రారంభం

కొత్తపేటలో జీపీ భవనాన్ని ప్రారంభిస్తున్న ప్రభుత్వ విప్ లక్ష్మణ్‌కుమార్

వెల్గటూర్, జనవరి 27 : కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకిచ్చిన హామీలను నెరవేరుస్తుందని ప్రభుత్వం విప్, ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ స్పష్టం చేశారు. శనివారం ఎండపల్లి మండలం కొత్తపేటలో గ్రామ పంచాయతీ భవనాన్ని సర్పంచ్ రాంబాబుతో కలిసి ప్రారంభించి మాట్లాడారు. ఆరు గ్యారెంటీలను అమలు చేస్తామని చెప్పారు. కార్యక్రమంలో ఎంపీపీ లక్ష్మి, ఎంపీటీసీ పూజిత, సర్పంచులు జలేందర్‌రెడ్డి, చక్రధర్‌రెడ్డి, మురళి, చంద్రశేఖర్, లక్ష్మి-తిరుపతి, లావణ్య-విష్ణుమూర్తి, ఉపసర్పంచ్ లక్ష్మి, సందీప్‌రెడ్డి, ప్యాక్స్ చైర్మన్ రాంరెడ్డి, గౌరవ్ ఫౌండేషన్ వ్యవస్థాకుడు పత్యాయాదవ్, అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

WANTED PROs
We are hiring PROs to endorse the real subject, the true need of students.
Salary + Incentives
Rs.40000/- Sal. : 40 Admissions
Rs.50000/- Sal. : 50 Admissions
SRI SAASTRA
JUNIOR COLLEGE, HYDERABAD
Principal : Dosada Shivani
Ph : 8500003437

నమస్తే తెలంగాణ CLASSIFIED

CHANGE OF NAME
★I, VADLURI SRILATHA, W/o. Raju, R/o. 5-89, Potlapally, Husnabad, Siddipet, T.S. have Changed My Name as BONAGIRI SRILATHA, W/o. Raju.
NT-311501

WANTED
★హరేకృష్ణ హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం, జీతం: 16K to 18K, ఏజెంట్ కమీషన్: 6K. 9640468899 / 9640258899.
NT-319424-All

తెలుగులో
ఉచిత
ఖుర్‌ఆన్
కొరకు
ఫోన్ చేయండి
1800 572 3000
సమస్యలన్నిటికీ పరిష్కారం
దైవసందేశం ద్వారానే సాధ్యం

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన
నమస్తే తెలంగాణ
క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం
200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి
50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 91827 77571
91827 77194

మాజీ ఎమ్మెల్యే సుంకె పరామర్శ

మల్యాల, జనవరి 27 : నూకపల్లికి చెందిన బండారి కేశవరావు ఇటీవల మృతి చెందగా, ఆ కుటుంబ సభ్యులను చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ శనివారం పరామర్శించారు. ఇక్కడ మల్యాల సర్పంచ్ సుదర్శన్ తదితరులున్నారు.

పంట పొలాల సందర్శన

కొడిమ్యాల, జనవరి 27: మండల కేంద్రంలోని పంట పొలాలను రాజన్నసిరిసిల్ల జిల్లా బాబూజగ్జీవన్‌రామ్ వ్యవసాయ విశ్వవిద్యాలయ కళాశాల విద్యార్థులు శనివారం సందర్శించారు. ఈ సందర్భంగా పంట పొలాలలో వచ్చే రోగాల గురించి రైతులను అడిగి తెలుసుకున్నారు. దిష్టిబొమ్మలు, ధ్వని ఉత్పత్తిపై అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో రైతుబంధు సమితి కో ఆర్డినేటర్ రాజేశం తదితరులున్నారు.

సర్టిఫికెట్స్ అందజేత

సారంగాపూర్, జనవరి 27: బేటీ బచావో బేటీ పడావో కార్యక్రమంలో భాగంగా సారంగాపూర్, బీర్‌పూర్ ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు నెల రోజుల పాటు కంప్యూటర్ శిక్షణ శిక్షణ ఇచ్చారు. శనివారం మహిళా సాధికారత బృందం, ధర్మపురి సీడీపీవో వాణిశ్రీ శిక్షణ పూర్తి చేసుకున్న వారికి సర్టిఫికెట్స్ అందజేశారు. సారంగాపూర్ మండలం కస్తూర్బా పాఠశాల విద్యార్థినులకు శానిటరీ ప్యాడ్స్ పంపిణీ చేశారు. ఇక్కడ సఖీ లీగల్ కౌన్సిలర్ లావణ్య, అంగన్‌వాడీ సూపర్‌వైజర్లు నీలిమ, లత, సాధికారత బృందం సభ్యులు గౌతమి, హేమశ్రీ పాల్గొన్నారు.

నర్సన్న సన్నిధిలో భక్తుల రద్దీ

ధర్మపురి, జనవరి 27: ధర్మపురి లక్ష్మీనరసింహస్వామి సన్నిధిలో శనివారం భక్తుల రద్దీ ఎక్కువైంది. భక్తులు గోదావరిలో స్నానాలాచరించి సంకల్పాది పూజలు నిర్వహించారు. లక్ష్మీనరసింహస్వామి ఆలయంతో పాటు అనుబంధ ఆలయాల్లో స్వామివార్లను దర్శించుకొని పట్టెనామాలు, కోరమీసాలు సమర్పించుకున్నారు.

పాటిమీది తండాలో వైద్య శిబిరం

మెట్‌పల్లి రూరల్, జనవరి 27: పాటిమీది తండాలో కరీంనగర్ పద్మపాణి సొసైటీ ఆధ్వర్యంలో శనివారం వైద్య శిబిరాన్ని నిర్వహించారు. జగ్గసాగర్ పీహెచ్‌సీ డా. అంజిత్‌రెడ్డి 50 మందికి పరీక్షలు చేసి, మందులు అందజేశారు. సర్పంచ్, కార్యదర్శి ఉన్నారు.

కుస్తాపూర్‌లో నో బ్యాగ్ డే

మల్లాపూర్, జనవరి 27: కుస్తాపూర్ ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలలో శనివారం నో బ్యాగ్ డే కార్యక్రమం నిర్వహించారు. గ్రామపంచాయతీ కార్యాలయం, వన నర్సరీ, గ్రామాల్లో చేపట్టిన ప్రభుత్వ పనులను పరిశీలించడంతో పాటు, వాటిపై విద్యార్థులకు ఉపాధ్యాయులు అవగాహన కల్పించారు. ఇక్కడ హెచ్‌ఎం రాజు, పంచాయతీ కార్యదర్శి మురళి, ఉపాధ్యాయులు, శృతి, సునీత, గణేశ్, విజయలక్ష్మి పాల్గొన్నారు.

అవార్డు గ్రహీతకు సన్మానం

ఇబ్రహీంపట్నం, జనవరి 27 : ఇబ్రహీంపట్నం ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో ప్రిన్సిపాల్ సంజీవ్‌ను శనివారం సన్మానించారు. గణతంత్ర దినోత్సవం సందర్భంగా జిల్లాస్థాయి ఉత్తమ ప్రిన్సిపాల్‌గా ప్రశంసాపత్రాన్ని అందుకోవడంతో ఆయనను సత్కరించారు. అధ్యాపకులు ఉన్నారు.

ఇంటర్ స్పాట్ ఏర్పాటు చేయాలి

జగిత్యాల టౌన్, జనవరి 27 : ఇంటర్ స్పాట్‌ను జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేయాలని కోరుతూ తెలంగాణ గెజిటెడ్ జూనియర్ లెక్చరర్స్ అసోసియేషన్ -475 ఆధ్వర్యంలో శనివారం ఇంటర్ విద్యా జిల్లా నోడల్ అధికారి బొప్పరాతి నారాయణకు వినతిపత్రం సమర్పించారు. అసోసియేషన్ జిల్లా శాఖ అధ్యక్షుడు తిరుపతిరెడ్డి, మహిళా కార్యదర్శి శ్రీలత, అధ్యాపకులు మాజీద్, సాజిద్, సుమేరా, శిల్ప పాల్గొన్నారు.

పార్టీల కతీతంగా అభివృద్ధి చేస్తాం

- నేడు 'నారాయణపూర్'కు ఎల్లంపల్లి నీళ్లు
- చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం
- కొడిమ్యాలలో సర్వసభ్య సమావేశం

సర్పంచులను సన్మానించిన ఎమ్మెల్యే ,ఎంపీపీ, జడ్పీటీసీ

కొడిమ్యాల, జనవరి 27 : పార్టీలకతీతంగా అభివృద్ధికి కృషి చేస్తానని, వేసవిలో ఒక్క మడి కూడా ఎండకుండా రైతుల పొలాలకు నీళ్లందిస్తామని చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం హామీ ఇచ్చారు. నేడు గంగాధర మండలం నారాయణపూర్ రిజర్వాయర్‌కు నీళ్లు వస్తున్నట్లు చెప్పారు. శనివారం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ స్వర్ణలత అధ్యక్షతన సర్వసభ్య సమావేశం నిర్వహించగా ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. సర్పంచుల పెండింగ్ బిల్లులపై ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లనునట్లు చెప్పారు. అంతకు ముందు సభ్యులు పలు సమస్యలను సభా దృష్టికి తీసుకొచ్చారు. రైతులకు యూరియా అందడం లేదని హిమ్మత్‌రావుపేట ఎంపీటీసీ జగన్‌మోహన్‌రెడ్డి, మండల కేంద్రంలోని బస్టాండ్ నుంచి అంగడి బజార్ వరకు సీసీ రోడ్డు ఏర్పాటు చేయాలని సర్పంచ్ మమత, రైతులకు 24 గంటల కరెంట్ ఇవ్వకున్నా నివేదికలో మాత్రం ఇస్తునట్లు ప్రింట్ చేశారని చెప్యాల సర్పంచ్ రాజశేఖర్‌రెడ్డి పేర్కొన్నారు. మండలంలోని 10 గ్రామాలను కలుపుతూ పూడూర్‌ను మండల కేంద్రంగా ఏర్పాటు చేయాలని, రావికుంట చెరువును ఇటీవల మృతి చెందిన పూడూర్ ఎంపీటీసీ రాఘవరెడ్డి కుంటగా పేరు మార్చుతూ తీర్మానం చేశారు. సర్పంచుల పదవీ కాలం ఈ నెలలో పూర్తవుతున్న సందర్భంగా మండలంలోని సర్పంచులను శాలువాలతో సత్కరించారు. కార్యక్రమంలో జడ్పీటీసీ ప్రశాంతి, ఎంపీడీవో పద్మజారాణి, తహసీల్దార్ రవికాంత్ తదితరులున్నారు.

సాంకేతిక రంగాల్లో నైపుణ్యం పెంపొందించుకోవాలి

మేడిపల్లి : జడ్పీ హైస్కూల్‌లో చెకుముకి టాలెంట్ టెస్ట్ పత్రాలను చూపుతున్న ఉపాధ్యాయులు

మేడిపల్లి, జనవరి 27 : విద్యార్థులు శాస్త్ర,సాంకేతిక రంగాల్లో నైపుణ్యం పెంపొందించుకోవాలని హెచ్‌ఎం అబ్దుల్‌హమీద్ సూచించారు. మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లోని 8వ, 9వ, 10వ తరగతుల విద్యార్థులకు మండలస్థాయి చెక్‌ముకి పోటీలు నిర్వహించారు. ఇక్కడ ప్రతిభ చూపి జిల్లా స్థాయికి ఎంపికైన కట్లకుంట జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులకు ప్రశంసా పత్రాలను అందజేశారు. జనవిజ్ఞాన వేదిక మండల బాధ్యులు అనిల్‌రావు, జయంత్‌కుమార్, గోవర్ధన్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మండల స్థాయి చెక్‌ముకి పోటీలు

ఇబ్రహీంపట్నం, జనవరి 27 : మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో 8,9,10 తరగతి విద్యార్థులకు మండల స్థాయి చెక్‌ముకి టాలెంట్ పరీక్షలు శనివారం నిర్వహించారు. ఈ పరీక్షల్లో ఆదర్శ పాఠశాలకు చెందిన వైష్ణవి, హరిణి, నచికేత్ జిల్లా స్థాయికి ఎంపికైనట్లు నిర్వాహకుడు శివ కృష్ణ తెలిపారు. విద్యార్థులను హెచ్‌ఎం నవీన్, ఉపాధ్యాయులు తదితరులు అభినందించారు.

కథలాపూర్‌లో..

కథలాపూర్, జనవరి 27: కథలాపూర్ జడ్పీ హైస్కూల్‌లో మండలస్థాయి చెక్‌ముకి సైన్స్ పరీక్ష శనివారం నిర్వహించారు. 30 మంది విద్యార్థులు పాల్గొనగా మండలస్థాయి ప్రథమ బహుమతి వైష్ణవి, రిషిత, ఆదిత్య టీం అందుకున్నారు. వీరు వచ్చే నెల 2న జిల్లాస్థాయిలో జరిగే పోటీల్లో పాల్గొంటారు. కార్యక్రమంలో ఎంఈవో ఆనందరావు, పరీక్షల నిర్వహణ బాధ్యుడు ఖలీద్‌పాషా పాల్గొన్నారు.

టాలెంట్ టెస్ట్‌లో వెల్లుల్ల విద్యార్థిని ప్రతిభ

మెట్‌పల్లి రూరల్, జనవరి 27: జగిత్యాల జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన 'చెక్‌ముకి' మండల స్థాయి టాలెంట్ టెస్టులో మెట్‌పల్లి మండలం వెల్లుల్ల జడ్పీహెచ్‌ఎస్‌కు చెందిన గుండు మహాలక్ష్మి జిల్లా స్థాయికి ఎంపికైంది. విద్యార్థిని హెచ్‌ఎం రవీందర్ ప్రశంసా పత్రంతో అభినందించారు.

ఘనంగా రోడ్డు భద్రతా వారోత్సవాలు

ఇబ్రహీంపట్నం, జనవరి 27 : వేములకుర్తిలో ఎస్‌ఐ ఉమాసాగర్ ఆధ్వర్యంలో రోడ్డు భద్రతా వారోత్సవాల్లో భాగంగా శనివారం పోలీసులు ర్యాలీ తీశారు. ఈ సందర్భంగా రోడ్డు ప్రమాదాలు జరుగకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరించి గ్రామస్తులు, విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. ఇక్కడ పోలీసులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

సారంగాపూర్, జనవరి27: పెంబట్ల-కోనాపూర్ జడ్పీ ఉన్నత పాఠశాలలో ఎస్‌ఐ తిరుపతి ఆధ్వర్యంలో విద్యార్థులకు రోడ్డుభద్రత, సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు. ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్, ఆన్‌లైన్ మోసాలు, 1930 సైబర్ హెల్ప్‌లైన్ నంబర్, ఎన్‌సీఆర్‌పీ పోర్టల్ తదితర అంశాలపై వివరించారు. అనంతరం విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. పోలీస్ సిబ్బంది, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మెట్‌పల్లి, జనవరి 27:డ్రైవింగ్ చేసేటప్పుడు అప్రమత్తంగా వ్యవహరిస్తే రోడ్డు ప్రమాదాలను నివారించవచ్చని మెట్‌పల్లి ఎస్‌ఐ చిరంజీవి పేర్కొన్నారు. శనివారం మెట్‌పల్లిలో రోడ్డు భద్రత వారోత్సవాల సందర్భంగా డ్రైవర్లకు ప్రమాదాల జరుగకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. అనంతరం సురక్షా ప్రతిజ్ఞ చేయించారు.

ఇబ్రహీంపట్నం: వేములకుర్తిలో రోడ్డుభద్రతపై విద్యార్థులు, గ్రామస్తులతో ప్రతిజ్ఞ చేయిస్తున్న ఎస్ఐ ఉమాసాగర్

కోరుట్ల, జనవరి 27: పట్టణంలోని పీఆర్‌బీఎం కళాశాలలో శనివారం రోడ్డు ప్రమాదాల నివారణపై విద్యార్థులకు ఎస్‌ఐ కిరణ్‌కుమార్ అవగాహన కల్పించారు. కరస్పాండెంట్ ప్రవీణ్‌కుమార్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

కోరుట్ల రూరల్, జనవరి 27 : మోహన్‌రావుపేటలో పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో పోలీస్ కళాబృందం సభ్యులు పోలీస్ చట్టాలు, సైబర్ నేరాలు, వ్యసనాలపై శనివారం ఆటపాటలు, నాటికలతో గ్రామస్తులు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఎస్‌ఐ ఇంద్రకరణ్‌రెడ్డి, సర్పంచ్ మల్లారెడ్డి, ఉపసర్పంచ్ రాజేశం, ఎంపీటీసీ నర్సయ్య పాల్గొన్నారు.

వృద్ధాశ్రమానికి రూ. 5 లక్షల విరాళం

చెన్నమనేని సునీత-అమరేందర్‌రావు దంపతులను సన్మానిస్తున్న ఎమ్మెల్యే సంజయ్‌కుమార్ దంపతులు

జగిత్యాల రూరల్, జనవరి 27: వెల్మ సంక్షేమ మండలి వృద్ధాశ్రమంలో గది నిర్మాణానికి మన్నెగూడెంకు చెందిన చెన్నమనేని సునీత-అమరేందర్ శనివారం రూ. 5లక్షలను విరాళంగా అందజేశారు. వీరు ఇంతకు ముందు డైనింగ్ హాల్లో టైల్స్‌ను విరాళంగా అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సంజయ్‌కుమార్-రాధిక దంపతులు వెల్మ సంక్షేమ మండలి తరపున కృతజ్ఞతలు తెలిపారు. ఇక్కడ జగిత్యాల వెల్మ సంక్షేమ మండలి అధ్యక్షుడు వెంకటేశ్వర్ రావు, ప్రధాన కార్యదర్శి వేణుగోపాల్‌రావు, ఉపాధ్యక్షుడు సాగర్‌రావు, కోశాధికారి దామోదర్‌రావు, ఈసీ మెంబర్స్ వేణుగోపాల్‌రావు, సురేందర్‌రావు, మాజీ అధ్యక్షుడు పురుషోత్తంరావు పాల్గొన్నారు.

పాఠశాలను సందర్శించిన ఎమ్మెల్సీ

జగిత్యాల, జనవరి 27 : జగిత్యాల రూరల్ మండలం గుల్లపేట హైస్కూల్‌ను శనివారం ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి సందర్శించారు. విద్యార్థుల సంఖ్య తక్కువగా ఉండడంతో టీచింగ్ స్టాఫ్‌తో మాట్లాడి కారణాలు తెలుసుకున్నారు. హెచ్‌ఎం ఉదయం 10 గంటలు దాటినా స్కూల్‌కి రాకపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇలా అయితే విద్యార్థుల సంఖ్య ఎలా పెరుగుతుందని ప్రశ్నించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు పాఠశాలలో నెలకొన్న సమస్యలను విన్నవించారు. సానుకూలంగా స్పందించిన ఆయన త్వరలోనే పాఠశాలలో నెలకొన్న సమస్యలు పరిష్కరిస్తానని చెప్పారు. నాయకులు తదితరులున్నారు.

జీవన్‌రెడ్డిని కలిసిన ఉపాధ్యాయ ఎమ్మెల్సీ

ఉపాధ్యాయ ఎమ్మెల్సీ రఘోత్తమ్ రెడ్డి శనివారం కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్ రెడ్డిని జగిత్యాలలోని ఇంద్రభవన్‌లో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా తన కుమారుడి వివాహానికి రావాలని ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డిని ఆహ్వానించారు. ఇక్కడ జిల్లా ఉపాధ్యాయ సంఘం నాయకులు అమర్ నాథ్, ఆనందరావు తదితరులున్నారు.

ఉప సర్పంచ్‌పై వీగిన అవిశ్వాసం

కొడిమ్యాల, జనవరి 27 : చెప్యాల ఉప సర్పంచ్ ఎల్లయ్యపై వార్డు సభ్యులు పెట్టిన అవిశ్వాసం వీగిపోయినట్లు జగిత్యాల ఆర్డీవో నర్సింహమూర్తి తెలిపారు. ఉప సర్పంచ్‌పై 8 మంది వార్డు సభ్యులు గతంలో అవిశ్వాసానికి ఆర్డీవోకు దరఖాస్తు చేయగా శనివారం సమావేశం నిర్వహించారు. 8 మందికి ఐదుగురు వార్డు సభ్యులు మాత్రమే హాజరవడంతో అవిశ్వాసం వీగిపోయినట్లు ఆర్డీవో ప్రకటించారు. ఇక్కడ తహసీల్దార్ రవికాంత్, ఎంపీవో ప్రవీణ్, ఆర్‌ఐ రవి, సర్పంచ్ రాజశేఖర్‌రెడ్డి ఉన్నారు.

జిల్లాస్థాయి సాఫ్ట్‌బాల్ ఎంపిక పోటీలు

జగిత్యాల రూరల్, జనవరి 27: జిల్లా సాఫ్ట్ బాల్ అసోషియేషన్ ఆధ్వర్యంలో జూనియర్ బాలబాలికల ఎంపిక పోటీలను వెల్గటూర్ మండలంలోని తెలంగాణ మోడల్ స్కూల్ కుమ్మపల్లిలో నిర్వహిస్తున్నట్లు జిల్లా సాఫ్ట్ బాల్ అసోసియేషన్ ప్రెసిడెంట్, సెక్రటరీ మనోహర్, వెంకటేశం శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆసక్తి ఉన్నవారు ఈ నెల 29న మోడల్ స్కూల్లో రిపోర్ట్ చేయాలని సూచించారు.

'తొలిమెట్టు' పరిశీలన

మెట్‌పల్లి,జనవరి27: ఇంద్రానగర్ ఎంపీపీ పాఠశాలలో నిర్వహిస్తున్న తొలిమెట్టు కార్యక్రమాన్ని శనివారం ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి వెంకయ్య పరిశీలించారు. వలంటీర్ల సేవలను అభినందించారు. హెచ్‌ఎం తాహెర్‌పాషా ఉన్నారు.

ఇంటింటా అయోధ్య ఫొటోల పంపిణీ

కథలాపూర్, జనవరి 27 : సిరికొండలో అయోధ్య రామమందిరం ఫొటోలను శనివారం ఇంటింటా పంపిణీ చేశారు. ఇక్కడ బీజేపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

30న అథ్లెటిక్స్ పోటీలు

మెట్‌పల్లి, జనవరి 27:మెట్‌పల్లిలోని అంబేద్కర్ మినీ స్టేడియంలో ఈ నెల 30న జిల్లా స్థాయి అథ్లెటిక్స్ పోటీలు నిర్వహిస్తున్నట్లు అథ్లెటిక్స్ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ముత్తయ్యరెడ్డి శనివారం తెలిపారు. భద్రాది కొత్తగూడెంలో జరిగే రాష్ట్ర స్థాయి పోటీలకు అండర్ 8,10,12,14 బాల బాలికల విభాగంలో ఎంపికలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆసక్తి గల క్రీడాకారులు ఈ నెల 30న ఉదయం 9 గంటల లోపు మినీస్టేడియంలో వివరాలను నమోదు చేసుకోవాలని సూచించారు.

2 నుంచి పశువైద్య శిబిరాలు

జగిత్యాల కలెక్టరేట్, జనవరి 27 : కోరుట్ల పశువైద్య కళాశాల ఆధ్వర్యంలో ఫిబ్రవరి 2 నుంచి 7 వరకు జిల్లాలోని 21 గ్రామాల్లో ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో పశువైద్య శిబిరాలను నిర్వహిస్తున్నామని ఎన్ఎస్ఎస్ విభాగం ఇన్‌చార్జి డా. ఆయేషా శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. గొల్లపెల్లి, సారంగాపూర్, మల్యాల, జగిత్యాల రూరల్, మేడిపెల్లి, మల్లాపూర్ మండలాల్లోని 21 గ్రామాల్లో పశువైద్య శిబిరాలు నిర్వహిస్తామని చెప్పారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

నర్సింగ్ సిబ్బందికి శిక్షణ

జగిత్యాల రూరల్, జనవరి27: అర్హత కలిగిన నర్సింగ్ సిబ్బందికి ఉద్యోగ నియామకాల కోసం శిక్షణ ఇవ్వనున్నట్లు జిల్లా ఉపాధి కల్పనాధికారి శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఇప్పటి వరకు టామ్‌కామ్ జపాన్ దవాఖానల్లో 1వ, 2వ బ్యాచ్‌కు చెందిన 31 మంది నర్సులను పంపించామన్నారు. 3వ బ్యాచ్ అభ్యర్థుల ఎంపిక కోసం ఈ నెల 29న నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ స్కిల్ ట్రైనింగ్ శివమ్ రోడ్, విద్యానగర్, హైదరాబాద్‌లో ఉదయం 10 నుంచి సాయంత్రం 5 గంటల వరకు స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మరిన్ని వివరాలకోసం 8919047600, 63022 92450, 9573945684 సెల్ నంబర్లలో సంప్రదించాలని సూచించారు.

అధికారికంగా నిర్వహించాలి

పెగడపల్లి , జనవరి 27: సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలను ఫిబ్రవరి 15న ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని ఎస్టీ యూనియన్ నియోజకవర్గ అధ్యక్షుడు జీవన్‌నాయక్ డిమాండ్ చేశారు. శనివారం మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ సేవాలాల్ జయంతి రోజున సెలవు ఇవ్వాలని కోరారు.

జడ్పీటీసీ కుటుంబానికి పరామర్శ

ఇబ్రహీంపట్నం, జనవరి 27 : ఇబ్రహీంపట్నం జడ్పీటీసీ భారతి మామ గంగారాం శనివారం మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను కోరుట్ల మాజీ ఎమ్మెల్యే విద్యాసాగర్‌రావు, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు జువ్వాడి కృష్ణారావు శనివారం పరామర్శించారు. ఇక్కడ బీఆర్ఎస్, కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.

రాజన్న ఆలయంలో అన్నదానం

పెగడపల్లి,జనవరి 27: మండల కేంద్రంలోని శ్రీరాజరాజేశ్వరస్వామి ఆలయంలో శనివారం శివ దీక్ష స్వాములకు మాజీ సర్పంచ్ తిరుపతిరెడ్డి-గంగ దంపతులు అన్నదానం చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ శ్రీనివాస్, మాజీ వైస్ ఎంపీపీ కరుణాకర్‌రావు, పూజారులు, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత

మల్లాపూర్, జనవరి 27: ముత్యంపేటకు చెందిన గంగనర్సయ్య ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయాలై చికిత్స పొందుతున్నాడు. గ్రామానికి చెందిన బీజేపీ నాయకులు దవాశనివారం రూ. 5 వేల నగదు అందజేశారు.

ఎమ్మెల్సీకి సత్కారం

ఇబ్రహీంపట్నం, జనవరి 27 : ఎమ్మెల్సీ కోదండరాంను కోరుట్ల జనసమితి నియోజకవర్గ ఇన్‌చార్జి, రాష్ట్ర రైతు నాయకుడు మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో శనివారం హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో సత్కరించారు. ఇక్కడ జన సమితి జిల్లా ప్రధానకార్యదర్శి శంకర్, మండలాధ్యక్షుడు రమేశ్, నాయకులు ఉన్నారు.

ఆత్మీయ సన్మానం

కోరుట్ల రూరల్, జనవరి 27 : అయిలాపూర్ గ్రామ కార్యదర్శి నవీన్‌కుమార్‌కు గణతంత్రవేడుకల్లో భాగంగా ఉత్తమ అధికారిగా ప్రశంసాపత్రాన్ని కలెక్టర్ అందజేశారు. శనివారం సహకార సంఘ అధ్యక్షుడు సాయిరెడ్డి నవీన్‌ను శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.